'కాసాని' గెలుపుతోనే..

బీసీల ఐక్యతను దెబ్బ తీసేందుకు ఆధిపత్యవర్గాల కుట్ర

చేవెళ్ల ఎన్నికల్లో ఆలోచన చేయాలంటున్న బీసీ సంఘాలు



బీసీల రాజ్యాధికారానికి పునాది

చేవెళ్ల లోక్‌సభ ఎన్నికతోనే బీసీ కులాలు రాజ్యాధికారానికి పునాది వేసుకోవాలని బీసీ సంఘాలు కోరుతున్నాయి. ఆధిపత్య వర్గాలు బీసీ వర్గాలు ఏకం కాకుండా ప్రయత్నం చేస్తున్నాయని నేతలు మండిపడుతున్నారు. బీసీ కులాలను అణచివేతకు గురిచేస్తున్న రాజకీయ పార్టీలకు ఓటు వేసే విషయంలో బీసీలంతా ఆలోచన చేయాలని వారు పేర్కొంటున్నారు. బీసీలకు బీఆర్‌ఎస్ తప్ప ఇతర పార్టీలేవీ ప్రాధాన్యత ఇవ్వడంలేదని బీసీ నేతలు వాపోతున్నారు. చేవెళ్ల లోక్‌సభలో బీసీలకు బీఆర్‌ఎస్ మంచి అవకాశం కల్పించిందని చెబుతున్నారు. బీసీల సమస్యలపై మాట్లాడే గళం పార్లమెంటులో ఉండాలని, బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతోనే అది సాధ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు బీసీలంతా క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిస్తున్నారు.

- రంగారెడ్డి, మే 9 (నమస్తే తెలంగాణ)

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి రావాలి. ఎన్నో ఏండ్ల తర్వాత చేవెళ్ల గడ్డపై ఒక బీసీ నేతకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం వచ్చింది. బీసీలంతా ఒక్కసారి ఆలోచించి, పార్టీలకతీతంగా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. కాసాని గెలుపొందితే లోక్‌సభలో తెలంగాణ గొంతుక వినిపించడంతో పాటు బీసీల సమస్యలపై పార్లమెంట్‌లో పోరాటం చేస్తారు.

- చందిప్ప జంగయ్య, మల్లారెడ్డిగూడ(షాబాద్)

కాసాని గెలుపు ఖాయం

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపొందడం ఖాయం. గతంలో బీఆర్‌ఎస్ తరపున గెలిచిన ఇద్దరు ఎంపీలు సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరి మళ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్‌ఎస్ వైపే ఉన్నారు. పదేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచింది.

- బండ అజయ్‌కుమార్, రుద్రారం(షాబాద్)

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బీసీలను అణచివేయాలన్న లక్ష్యంతో బీసీ నాయకత్వాన్ని ఎదగనీయకుండా కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్, బీజేపీలకు ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యత, ఓటు రుచి దెబ్బ చూపిస్తాం. బీఆర్‌ఎస్ బలపరచిన బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు వెన్నంటి ఉంటాం. లేకపోతే వచ్చే ఐదేండ్లు అగ్ర కులహంకారానికి పని చేయాల్సి వస్తుంది. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యత చాటుతాం.

- శరణ్ భూపాల్, యాలాల మండల ప్రచార కమిటీ కార్యదర్శి

సమయం ఆసన్నమైంది

బీసీలు ఏకం కావాల్సిన సమయం వచ్చింది. బీసీలు ఏకమై అగ్ర వర్గాల రాజకీయ నాయకులను గతంలో గెలిపించుకుంటే వారి వల్ల బీసీలకు ఎలాంటి లాభం జరుగలేదు. కాసాని జ్ఞానేశ్వర్ గతంలో బీసీ కులాలను ఒక్క చోటుకి తెచ్చి ఐక్యవేదికను ఏర్పరిచారు. బీసీలను అవమానపర్చేలా మాట్లాడుతున్న ఇతర రాజకీయ పార్టీల దురహంకార మాటలకు త్వరలోనే సమాధానం చెప్తాం.

- గోవిందు, ఎన్కేపల్లి, యాలాల మండలం

బడుగు బలహీన వర్గాల నేతను గెలిపించుకుందాం

బడుగు బలహీన వర్గాల నేత చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు బీసీ బిడ్డలందరూ ఏకమవ్వాలి. బీసీల్లో ఐక్యత లేదని ఉన్నత వర్గాల నాయకులు హేళన చేసి మాట్లాడుతున్న విషయాన్ని బీసీలు గమనించి మన ఓటుతో సత్తా ఏంటో చూపించాలి. మన నేతను గెలిపించి పార్లమెంట్‌కు పంపితే బీసీల గొంతుకను వినిపిస్తారు.

- వడ్డె వెంకట్‌రాములు, మోత్కూర్, దోమ మండలం

బీసీలను గేలిచేస్తున్న వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి

ఉన్నత వర్గాలకు చెందిన నాయకులు బీసీలను గేలిచేస్తూ.. మీ బీసీలకు దమ్ముంటే మీ నాయకుడు జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల గడ్డపై గెలిపించుకోండని సవాల్ విసురుతున్నారు. అదే సవాల్‌ను చాలెంజ్‌గా తీసుకొని బీసీ వర్గాలంతా ఏకమై కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి వారి సరైన బుద్ధి చెప్పాలి. బలహీనతను వదిలి ఓటు అనే బలాన్ని ఉపయోగించుకొని మన నాయకుడిని గెలిపించాలి.

- మంగలి సత్యయ్య, మోత్కూర్, దోమ మండలం

కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం

బీసీలను గుర్తించి ఎంపీగా చేవెళ్ల నుంచి పోటీ చేయడానికి జ్ఞానేశ్వర్‌కు కేసీఆర్ అవకాశమిచ్చారు. బీసీలందరూ ఏకమై కాసానిని గెలిపించి ఆయనకు కానుకగా ఇద్దాం. బీసీల చైతన్యాన్ని చాటాలి. పార్లమెంట్‌లో బీసీల గళాన్ని వినిపించడానికి అవకాశం వచ్చింది. కదం తొక్కి.. ప్రజలను తప్పుదోవపట్టించే నాయకులకు బుద్ధి చెప్పాలి.

- పోలెమోని అశోక్ ముదిరాజ్, దాసర్లపల్లి, కందుకూరు

జెండాలను పక్కన పెడుదాం

పార్టీలకతీతంగా జెండాలను పక్కన పెట్టి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలి. అందుకోసం బీసీలందరూ కలిసి రావాలి. నిస్వార్థంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధికి జ్ఞానేశ్వర్ పోరాడుతుండు. కొన్నేండ్లుగా అగ్రకులాల వారు బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకుండ్రు. బీసీల పక్షాన మాట్లాడడానికి కాసానికి అవకాశం ఇవ్వాలి.

- ఆనేగౌని దామోదర్‌గౌడ్, పులిమామిడి, కందుకూరు

కాసానే నయం

కాంగ్రెస్, బీజేపీల కంటే చేవెళ్ల ఎంపీగా బీఆర్‌ఎస్ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వరే నయం. ఆయన కొంత ప్రజలతో సంబంధం ఉన్న బీసీ నాయకుడు. ఆయన గెలిస్తే పార్లమెంట్‌లో మన ప్రాంత సమస్యలపై చర్చించగల అవకాశముంటుంది. కాంగ్రెస్, బీజేపీ అయితే చర్చించే అవకాశం తక్కువ. బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది.

- నారాయణ, ఆటో డ్రైవర్, సులేమాన్ నగర్, రాజేంద్రనగర్

ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలి

దమ్ముంటే చేవెళ్లలో బీసీ నాయకుడిని గెలిపించుకోండి చూద్దాం అంటూ ఓ నాయకుడు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను అందరూ గుర్తు పెట్టుకుని ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలి. బీసీలంతా ఒకసారి ఆలోచించి చేవెళ్ల గడ్డపై కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారు.

- వెంకటేశ్, మేస్త్రీ, శాస్త్రీపురం, రాజేంద్రనగర్

చేవెళ్ల గులాబీ అడ్డా.. కాసాని గెలుపు పక్కా..

చేవెళ్ల గులాబీ అడ్డా.. కాసాని గెలుపు పక్కా.. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను కోరుకుంటున్నారు. బీసీలకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు సమన్యాయం దక్కిందని, పార్లమెంట్‌లో బీసీల బలం పెరిగేలా బీఆర్‌ఎస్‌కు మెజార్టీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు.

- పల్లపు మధుకర్, శేరిలింగంపల్లి

బీసీలకు న్యాయం జరగాలంటే బీఆర్‌ఎస్ రావాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది. బీసీలతో పాటు అన్ని వర్గాలకు న్యాయం చేకూరాలంటే బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బీఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. చేవెళ్ల బీసీ అభ్యర్థి కాసానికి పూర్తి మద్దతునిచ్చేందుకు శేరిలింగంపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

- లక్ష్మీనారాయణ ముదిరాజ్, చందానగర్

కాసాని గెలుపును ఎవరూ ఆపలేరు

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపును ఎవరూ ఆపలేరు. చేవెళ్లలో కాసానిని గెలిపించి బీసీల ఐక్యత, సత్తాను చాటుతాం. బీసీలకు బీఆర్‌ఎస్ పార్టీ మాత్రమే పెద్దపీట వేసింది. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు, కాంగ్రెస్, బీజేపీల జిమ్మిక్కులను ఎవరూ నమ్మరు. బీసీలను కించపరుస్తూ మాట్లాడిన అగ్రవర్గ నాయకుడికి తగిన బుద్ధి చెప్పాలంటే జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి.

- భీంసేన్‌చారి, గట్టేపల్లి, ధారూరు మండలం

తగిన గుణపాఠం చెప్పాలి

దమ్ముంటే చేవెళ్లలో బీసీ నాయకుడిని గెలిపించుకోండి చూద్దాం అంటూ ఓ నాయకుడు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను అందరూ గుర్తు పెట్టుకుని ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలి. ఏ పార్టీలో ఇవ్వని విధంగా బీఆర్‌ఎస్ పార్టీలో ఆరుగురు బీసీ నేతలకు ఎంపీ అభ్యర్థులుగా అవకాశం కల్పించారు. బీసీలంతా ఒకసారి ఆలోచించి కాసానిని గెలిపించాలి.

- రుమ్మ వెంకటేశం, నాగసముందర్, ధారూరు మండలం

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

• ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

కొత్తపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి , మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి

ఎల్బీనగర్ , మే 9: మల్కాజిగిరి పార్లమెంటు స్థానంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ కొత్తపేట డివిజన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అడుగడుగునా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించాలన్నారు. గత ఎన్నికల్లో బూటకపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. మార్పు పేరుతో వచ్చిన కాంగ్రెస్‌ను కాదని ప్రజలు ఇప్పుడు బీఆర్‌ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మెజార్టీని అందించడం ద్వారా మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, డివిజన్ నాయకులు రాహుల్‌గౌడ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ గౌడ్, మాజీ అధ్యక్షుడు రాగిరి ఉదయ్ గౌడ్, మహేష్ రెడ్డి, గుండు మల్ల పాండుగౌడ్, ప్రవీణ్ గౌడ్, మల్లెపాక యాదగిరి, రూపా సింగ్, పద్మ, సునిలారెడ్డి, నిఖిల్ గౌడ్, ఆర్. కన్నయ్య ముదిరాజ్, నగేష్, ఇటిక్యాల యాదగిరి, యాసిన్, రమావత్ దీప్‌లాల్, కంఠం శ్రీనివాస్, బాలా నర్సింహా, రామకృష్ణ, శ్రీనివాస్, యు. రాజు, తాళ్ల శ్రీశైలం గౌడ్, జోగు కృష్ణ, బాలాజీ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డిఅన్నారం డివిజన్‌లో..

ఎల్బీనగర్ : మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడ్డిఅన్నారం డివిజన్‌లోని కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులంతా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాద శంకర్, రవీందర్‌రెడ్డి, శైలజ, విజయలక్ష్మి, బుచ్చయ్య , నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట డివిజన్ లో...

చంపాపేట: పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని బీఆర్‌ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్ కుమార్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో చంపాపేట డివిజన్ పరిధిలోని మారుతీనగర్, యాదగిరి నగర్, దుర్గా భవానీ నగర్, ఎస్‌జీఆర్ కాలనీ, రాజిరెడ్డినగర్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీలలోని ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి మల్కాజిగిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు రమాదేవి, వసంతరెడ్డి, కవిత, ఆనగొంది జంగయ్య, కొత్తపేట ప్రభాకర్, ఏడె వంకర్, చెలమల యాదిరెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి మంగళ హారతి పడుతున్న మహిళా అధ్యక్షురాలు విజయ

గడ్డిఅన్నారంలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ భవానీప్రవీణ్‌కుమార్

చంపాపేట డివిజన్‌లోని కాలనీల్లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి

• ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, మే9: మైనార్టీల కోసం కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యమని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పహాడీషరీఫ్‌లోని ప్రీమియం గార్డెన్‌లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలి వచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మైనార్టీ కాలనీలలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వేలాది మందికి షాదీముబారక్ ఇచ్చామన్నారు.కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను మోసం చేసిందన్నారు. మరో సారి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే సంక్షేమ పథకాలు రాకుండా చేస్తారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. ముస్లింలకు నాణ్యమైన విద్య అందించడానికి సీఎం కేసీఆర్ మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి అమలు చేయడం లేదన్నారు. షాదీముబారక్ తోపాటు తులం బంగారం ఇస్తామని ఎందుకు ఇవ్వడం లేదో అడగాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి కోసం మంజూరు చేసిన ప్రత్యేక నిధులు రూ.176 కోట్లు రద్దు చేసిందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని మోసం చేసిన రంజిత్ రెడ్డికి ఎందుకు ఓటువేయాలో చెప్పాలన్నారు. ప్రజల పక్షాన పోరాడేది బీఆర్‌ఎస్ పార్టీయే అన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కొన్ని సంవత్సరాల నుంచి పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేశానన్నారు. ఒక్క సారి అవకాశం ఇవ్వాలని మైనార్టీలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ రంజిత్ రెడ్డికి ఓట్లు వేస్తే అభివృద్ధి పూర్తిగా కుంటు పడుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అబ్బల్, శంకర్, నాయకులు జనార్ధన్, కైసర్ బామ్, సూరెడ్డి కృష్ణారెడ్డి పద్మ, తదితరులు ఉన్నారు.

కాసానికి మద్దతుగా ప్రచారం..

బడంగ్‌పేట: చేవెళ్ల పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని లెనిన్ నగర్‌లో దిండు భూపేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసానిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురానగర్, వెంకటేశ్వర కాలనీ, స్వేచ్ఛ నివాస్‌లో కార్పొరేటర్ సంరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు ..

కందుకూరు: మోస పూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మండల బీఆర్‌ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ అన్నారు. మండల పరిధిలోని దాసర్లపల్లిలో చేవెళ్ల బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా తాజా మాజీ సర్పంచ్ పోలెమోని బాలమణి అశోక్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హాజరైన మైనార్టీలు, తదితరులు

ప్రచారం చేస్తున్న నాయకుడు వెంకట్ రెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బీజేపీని గద్దె దింపాలి

కందుకూరు, మే 9 : పేదల కడుపులు కొట్టి పెద్దల కడుపు నింపుతున్న బీజేపీకి బుద్ధి జెప్పాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. నేదునూరు గ్రామానికి చెందిన డైరెక్టరు పాండురంగారెడ్డితో పాటు పలువురు ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, కోఆర్డినేటర్ ఎండీ అబ్బల్ భేగ్, అమరేందర్ రెడ్డి, సురేష్, బాబు,మున్వర్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధే బీజేపీ లక్ష్యం

మన్సూరాబాద్, మే 9: దేశ ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న పీఎం మోదీని మూడోసారి ప్రధానిగా చూసేందుకు ప్రజలు పరితపిస్తున్నారని మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తెలిపారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General Public are hereby informed that my client Chennamsetty Venkata Krishna Kiran, Son of Chennamsetty Rama Krishna, Residing at H.No.16-31-66, 9th Line Balaji Nagar, Old Guntur, Kothapeta, Guntur, 522001, Andhra Pradesh, is intending to purchase the Plot No.99, in Survey No.460, admeasuring 275 Square yards or its equivalent to 229.92 Square meters, Situated at Koheda Village and Gram Panchayath, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by **NORTH: PLOT NO.98, SOUTH: PLOT NO.100, EAST: 40'-0" WIDE ROAD, WEST: NEIGHBOUR LAND** from S.V. Raju, Son of Late S. Ramanna, Residing at Plot No.7, Ratna Colony, Bolarum, Secunderabad, 500010, Telangana State, for a valuable sale consideration and the seller is agreed to sell the above mentioned schedule property to my client, they executed the Agreement of sale.

Any Person(s) having any right, title and interest in the schedule property and having any sort of objections shall contact the undersigned with all the relevant original documents of the objections, right, title and interest in the schedule property within 7 days of publication of this notice, else my client will proceed further and complete the sale transaction. No further objections will be entertained.

KOTLA SUDHAKAR
Advocate & Legal Advisor
H.No.7-3-23, Mallikarjuna Nagar,
Bairamalguda Village, Saroornagar,
Hydeabad-500079. Dated: 10-05-2024

పదేండ్లలో బీజేపీ చేసిందేమీ లేదు

కందుకూరు, మే 9 : పదేండ్లలో బీజేపీ రాష్ర్టానికి చేసిందేమి లేదని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా మండలంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బొక్క భూపాల్‌రెడ్డి, వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చని కాంగ్రెస్

కందుకూరు, మే 9 : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఓట్లు ఎలా అడుగుతున్నారని ఎంపీపీ మంద జ్యోతి పాండు ప్రశ్నించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని ఆకులమైలారంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అచ్చన పద్మ పాండు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత.. ఇద్దరి అరెస్ట్

సైదాబాద్, మే 9 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మలక్‌పేట ఎక్సైజ్ పోలీసులు గురువారం ఉదయం సైదాబాద్ సింగరేణి కాలనీ, చింతల్, ఖాజాబాగ్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ చేసిన 36.6 లీటర్ల మద్యాన్ని, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఖాజాబాగ్‌లో లక్ష్మమ్మ ఇంట్లో 5.6 లీటర్ల మద్యాన్ని, రూట్‌వ్యాచ్‌లో సరూర్‌నగర్‌కు చెందిన పరుశురాం వద్ద 31లీటర్ల మద్యాన్ని టూ వీలర్‌ను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్, మహేశ్, చంద్రశేఖర్ గౌడ్, కోటమ్మ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీని గెలిపిస్తే రిజర్వేషన్లు రద్దు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, మే 9 : హైదరాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి బీజేపీని ఓడిద్దామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గురువారం సాయంత్రం మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని మూన్ ఫంక్షన్ హాల్‌లో ప్రైవేట్ విద్యా సంస్థల యజమానులు, ప్రతినిధుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేయటానికి ప్రయత్నాలు చేస్తుందని దీంతో వెనుక బడిన వర్గాల ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు రానున్నాయన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రైవేట్ విద్యా సంస్థల యజమానులు, ప్రతినిధులు, అక్బర్‌బాగ్ కార్పొరేటర్ మినాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి..

మాదన్నపేట: కాలనీవాసులందరూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గురువారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని వీకే దాగ్గే నగర్ కాలనీలో హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీని భారీ మెజార్టీలో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వీకే దాగే నగర్ అధ్యక్షుడు ఎంవీ బల్కికర్, సెక్రటరీ సురేశ్ బాబు, వీకే దాగేనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ ఉత్తమ్ తుల్జాపుకర్, జాయింట్ సెక్రటరీ నర్సింగ్ రావు, కళ్యాణ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోవిందరాజు పాల్గొన్నారు.

వలీఉల్లా సమీర్‌ను గెలిపించాలి

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ అక్బర్

మలక్‌పేట, మే 9: హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వలీఉల్లా సమీర్‌ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ అక్బర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వలీఉల్లా సమీర్‌కు మద్దతుగా మలక్‌పేట నియోజవర్గంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని, దేశంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో ప్రజాపాలన రావాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండంగా నిలవాలని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. 40 ఏళ్లుగా పాతుకుపోయిన ఎంఐఎంను చిత్తు చిత్తుగా ఓడించి వారి పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. ఎంఐఎం, బీజేపీలకు ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించండి

హయత్‌నగర్, మే 9 : మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో ఓటు వేసి గెలిపించాలని మల్కాజిగిరి పార్లమెట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కోరారు. గురువారం హయత్‌నగర్ డివిజన్‌లోని బంజారాకాలనీలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ రోడ్‌షో నిర్వహించి ఇంటింటికీ బీజేపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మాదన్నపేట, మే 9: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సీఐ తెలిపిన వివరాల ప్రకారం .. చంపాపేట కు చెందిన భరణి కుమార్ (45) సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తుంటాడు. అప్పుల బాధతో మందుకు బానిసై వారం రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. గురువారం ఉదయం బోజిరెడ్డి కాలేజీ వద్ద అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జీఎస్ఐ అభివృద్ధికి కృషి చేయాలి

మన్సూరాబాద్, మే 9: ఉద్యోగులు క్రమశిక్షణతో పని చేస్తూ జీఎస్ఐ అభివృద్ధికి కృషి చేయాలని జీఎస్ఐ సౌథెర్న్ రీజియన్ ఇన్‌చార్జి ఏడీజీ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ లలన్ ప్రసాద్‌సింగ్ తెలిపారు. ఎల్బీనగర్, బండ్లగూడలోని జీఎస్ఐ సౌథెర్న్ రీజియన్ కార్యాలయంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సౌథెర్న్ రీజియన్ ఇన్‌చార్జి ఏడీజీ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ లలన్ ప్రసాద్‌సింగ్‌ను గురువారం ఆల్ ఇండియా జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో సన్మానించారు. జీఎస్ఐలో దీర్ఘకాలంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏడీజీ, హెచ్‌ఓడీ డాక్టర్ లలన్ ప్రసాద్‌సింగ్‌ను మధిర సత్యనారాయణ కోరారు.ప్రతినిధులు చంద్రయ్య, ఆనంద్‌కుమార్, అమర్‌నాథ్, చక్రేశ్వర్, విజయలక్ష్మి మేఘరాజ్, యాదగిరి, దయానంద్, మహేశ్ అనిల్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

హయత్‌నగర్, మే 9 : హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరాలనుకున్న విద్యార్థులు తెలంగాణ దోస్తు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్న ప్రభ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు డిగ్రీ ఫస్టియర్ బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరుటకు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని సూచించారు. 25 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

యువకుడికి జైలు శిక్ష

మాదన్నపేట, మే 9: ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న యువకుడికి కోర్టు 20 రోజుల జైలు శిక్ష విధించిన సంఘటన మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం.. సయ్యద్ అమేర్ వాజిద్ మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కత్తి పట్టుకొని ప్రజలను భయపెడుతూ రోడ్డుపై వీరంగం సృష్టించడంతో పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. నాంపల్లి 7వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ అతడికి జైలు శిక్ష విధించడంతో చంచల్‌గూడ తరలించారు.